క్లుప్తంగా

484 మందికి వైద్య పరీక్షలు



చినలాటరఫిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గుడ్లూరు: మండలంలోని చినలాటరఫిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 ఉచిత వైద్య శిబిరంలో 484 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి మారుతీరావు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారులు సుబ్బారావు, భార్గవ్, మురళీకృష్ణారెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీహెచ్ఓ భాస్కర్‌రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న శ్రీనివాసరావు, ఝాన్సీ

కందుకూరు రూరల్: మండలంలోని విక్కిరాలపేటలో కోదండరామస్వామి ఆలయ నిర్మాణానికి కోటా శ్రీనివాసులు ధర్మపత్ని ఝాన్సీలు రూ.10116 విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన శ్రీనివాసుల కుటుంబాన్ని స్వామి ఆశీస్సులు ఉంటాయని ఆలయ కమిటీ వారికి అభినందనలు తెలియజేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



కొండారెడ్డిపల్లిలో పోలింగ్ బూత్‌లు పరిశీలిస్తున్న తహసీల్దార్ కిషోర్ రెడ్డి

హనుమంతునిపాడు: మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ కిషోర్‌రెడ్డి, ఎస్సై శివనాగరాజు మంగళవారం పరిశీలించారు. కొండారెడ్డిపల్లి, నందనవనం, హాజీపురం, కిష్టంపల్లి, దొడ్డిచింతల, మిట్టపాలెం, సీతారాంపురం, కూటాగుండ్ల, దాసళ్లపల్లి, ముప్పాళ్లపాడు తదితర గ్రామాల్లో పోలింగ్ బూత్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు పరిశీలిస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాలు లేని పోలింగ్ కేంద్రాలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వెలిగండ్లలో..

వెలిగండ్ల: మండలంలోని కంకణంపాడు, పాపిరెడ్డిపల్లి గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ చిలకల నాగార్జునరెడ్డి, ఎస్సై ఎం శివ మంగళవారం పరిశీలించారు. బూత్‌లలో పోలింగ్‌కు నిర్వహణకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని బీఎల్ఓలను ఆదేశించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. తహసీల్దార్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఓటింగ్‌కు ఎవరైనా ఆటంకం కలిగిస్తే తమ దృష్టికి తేవాలన్నారు.

శనగ పంటలో నూతన వంగడాల క్షేత్ర సందర్శన

ఒంగోలు సెంట్రల్/టంగుటూరు: రైతులు సాగు చేసిన శనగ నూతన వంగడాలను నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ శనగ విత్తన పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఒంగోలు మండలం మండువవారిపాలెం, టంగుటూరు మండలం ఆలకూరపాడులో శనగ పంటను శాస్త్రవేత్త డాక్టర్ జయలక్ష్మి, కీటకాల విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మంజునాథ, ఆత్మ పీడీ అన్నపూర్ణ పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో 80 వేల ఎకరాలల్లో శనగ పంటను రైతులు ఏటా సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. గత మూడేళ్ల నుంచి శనగలో ఎండు తెగులు, వేరుకుళ్లు సమస్యతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ తెగులు నివారించేందుకు ప్రత్యామ్నాయంగా కాక్-2, జేజీ-11 రకం విత్తనాల్లో నూతన వంగడాలైన ఎన్‌బీఈజీ -776, ఎన్‌బీఈజీ-769, ఎన్‌డీఈజీ -119, ఎన్‌బీఈజీ- 844, 834, 810, 833ను రైతులకు అందించినట్లు వివరించారు. సాగు చేసిన కొత్త వంగడానికి ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి 9 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో ఏడీఏ రమేష్ బాబు, వ్యవసాయాధికారులు కిషోర్‌బాబు, స్వర్ణలత, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పాకల విద్యార్థినులు

సింగరాయకొండ(మర్రిపూడి): రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల కబడ్డీ జట్టుకు సింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఆరుగురు ఎంపికైనట్లు హెచ్ఎం ప్రసాద్ తెలిపారు. బాపట్ల జిల్లా చిన్నగంజాంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో కె.నందిని, కె.కార్తీక, వి.హేమలత, పి.స్వాతి, వి.అంకమ్మ, కె.సిపోరా ఎంపికయ్యారని వెల్లడించారు. వీరు ఈనెల 21 నుంచి 23 వ తేదీ వరకు పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో నిర్వహించనున్న 42వ ఆంధ్ర రాష్ట్ర అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు హజరత్తయ్య తెలిపారు.

మీలో ఒకడిని.. ఆశీర్వదించండి

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దద్దాల నారాయణ యాదవ్



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: జగనన్న ఆశీస్సులతో.. వాసన్న దీవెలనతో మీ ముందుకు వచ్చాను.. నేను మీలో ఒకడిని.. మంచి మనస్సుతో ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పట్టణంలోని నాలుగో వార్డులో 3,4,5 వార్డుల వైఎస్సార్ సీపీ శ్రేణుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించి వారిని చైతన్యవంతులుగా చేయాలన్నారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రతి ఇంట్లో రూ. లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలన్నారు. పార్టీ శ్రేణులంతా సమష్టిగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దద్దాల నారాయణ యాదవ్‌ను పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. స్థానిక కౌన్సిలర్లు నక్కా ఉమా రామకృష్ణా, ఎర్రబల్లి దేవరాజ్, రామనబోయిన శ్రీను, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎస్‌కే మీరావలి, పార్టీ స్థానిక నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, నల్లబాల రత్తమ్మ, పాపసాని కృష్ణారెడ్డి, శ్రీను, శేఖర్, చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, మూలె యోగిరెడ్డి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, కొలగాని సుబ్బయ్య, పొంకం రాములు, మాధవ, రాము, మాలకొండయ్య, తమ్మినేని రామారావు, చల్లా కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, పార్టీ జిల్లా నాయకులు పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మన్సూర్, పి అరుణోధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్యానికి ధీమా



కంకణంపాడులో వైద్యశిబిరంలో మాట్లాడుతున్న సర్పంచ్ విమలమ్మ



వైద్య పరీక్షల కొరకు ఓపీలు రాయించుకుటున్న రోగులు



కోవిలంపాడులో మెడికల్ కట్లు అందజేస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్

సీఎస్‌పురం(పామూరు): జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి ధీమానిస్తోందని ఎంపీడీఓ జి.క్రిష్ణయ్య, సర్పంచ్ షేక్.ఖాదర్‌బీబుజ్జి అన్నారు. మండలంలోని కోవిలంపాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం సర్పంచ్ షేక్.ఖాదర్‌బీ బుజ్జి, డాక్టర్ సందిరెడ్డి మురళి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా కార్పొరేట్ వైద్యసేవలను పేదల దరిచేర్చారన్నారు. ప్రతి ఇంట సంపూర్ణ ఆరోగ్యవంతులు ఉండాలనే లక్ష్యంతోనే జగనన్న సురక్ష వైద్యశిబిరాలు రెండో విడత కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డుకింద ఇకపై రు.25 లక్షల మొత్తం వరకు వైద్యసేవలు పొందవచ్చన్నారు. ఈసందర్భంగా డాక్టర్ గద్దే హేమసుధలు, ఎ.భరత్‌కుమార్ 405 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఎంపీడీఓ, సర్పంచ్, నాయకుల చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు, వైద్య బృందికి సొంత నిధులతో భోజనవసతి కల్పించారు. వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, పార్టీ నాయకులు గోను చంద్రశేఖర్‌రెడ్డి, పీఎస్ జి.మహేష్‌బాబు, సీహెచ్ఓ ఎం వెంగయ్య, డీఈఓ కె.కొండయ్య, ఎంఎల్‌హెచ్‌పి జి.నిఖితారాణి, ఎ.పద్మావతి, జి.రమాదేవి, వైద్యసిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేదలకు దేవుడిచ్చిన వరమని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. మండలంలోని కొండారెడ్డిపల్లి సచివాలయ పరిధి కోటతిప్పల్లో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.లలిత, సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ, వైద్యులు సందీప్, భానుతేజస్వీ, హెచ్ఎం పద్మావతి, డాక్టర్ చంద్రశేఖర్, కార్యదర్శి శ్రావణ సంధ్యా, సీహెచ్ఓ, కేవీ చెన్నయ్య, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

వెలిగండ్ల: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వి.విమలమ్మ అన్నారు. మండలంలోని కంకణంపాడు సచివాలయంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. సర్పంచ్ వేమవరపు విమలమ్మ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. వైద్యులు షేక్ ఫిరోజ్, విజయ్‌కుమార్, ఆస్పత్రి సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్

గుడ్లూరు: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసిమెలసి పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ పులి రమేష్ అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోఎంపీపీ అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న పలు శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు వివరించారు. ఎంఈఓ-2 గోవర్ధన్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పేదలకు విద్యార్థులకు 25శాతం సీట్లు ఉచితంగా కేటాయించామన్నారు. అర్హత ఉన్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈ నెల 23 నుంచి మార్చి 14వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ జేసీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కింద గుర్తించిన 18 సీసీ రోడ్లను పూర్తి చేశామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద ఎనిమిది గ్రావెల్ రోడ్ల పనులను పూర్తి చేశామన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు పూర్తయ్యాయన్నారు. వైద్యశాఖ సీహెచ్ఓ భాస్కర్‌రావు మాట్లాడుతూ మండలంలో ఇంటింటికీ వైద్యం, ఫ్యామిలీ డాక్టర్ విజయవంతంగా నడుస్తుందని ప్రజల వద్దకే వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రాజశేఖర్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద మండలంలో 13 గ్రామాల్లో ఇంటింటికి కుళాయి పనులు జరుగుతున్నాయని వీటిని మార్చి నాటికి పూర్తి చేసి ఇంటింటికీ మంచినీటిని అందిస్తామన్నారు. మండలంలో మరమ్మతులకు గురైన చేతిపంపుల వివరాలను అందజేస్తే వాటిని బాగు చేయిస్తామన్నారు. ఎంపీపీ పులి రమేష్ మాట్లాడుతూ వేసవి కాలం వస్తున్నందున మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా పంచాయతీ కార్యదర్శులు ఇప్పటి నుంచే ఒక ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ సుబ్బారావు, పశువైద్యాధికారి సౌర్య, సీడీపీఓ విజయకుమారి, ఏఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి రవికుమార్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు, ఏపీఎం అశోక్, ఏపీఓ అబ్దుల్లా, సూపర్‌వైజర్లు నీలంబరి, కామేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు రసీద్‌లు పాల్గొన్నారు.

పాలిసెట్ దరఖాస్తుల ప్రారంభం

కందుకూరు: పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఈ నెల 20 నుంచి ప్రారంభమయ్యాయని, ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే గడువు ఉందని స్థానిక పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ కె. మస్తానయ్య తెలిపారు. పదో తరగతి పాసైన వారు, పరీక్ష రాయనున్న విద్యార్థులు పాలిసెట్ ప్రవేశపరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్ష ఫీజు ఓసీ, బీసీలకు రూ.400, ఎస్సీ, ఎస్టీలకు రూ.100 చెల్లించి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27వ తేదీ జరిగే పాలిసెట్ పరీక్షకు హాజరవ్వాలని సూచించారు. ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పిస్తారని చెప్పారు. కందుకూరు పాలిటెక్నిక్ కాలేజీలో సివిల్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాలిసెట్ హాజరయ్యే విద్యార్థుల కోసం మార్చి 28వ తేదీ నుంచి స్థానిక కాలేజీలో ఉచిత శిక్షణ ఇస్తామని చెప్పారు. పాలిసెట్ దరఖాస్తు చేసుకునేందుకు కాలేజీలో ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. విద్యార్థులు 9866174419, 7981057789, 9985152442 నంబర్‌లను సంప్రదించాలని సూచించారు.

ఎంపీడీఓగా పుట్టారెడ్డి బాధ్యతల స్వీకరణ



పామూరు: పామూరు ఎంపీడీఓగా పల్లెల పుట్టారెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పల్నాడు జిల్లా ముప్పాళ్ల ఎంపీడీఓగా పని చేస్తున్న ఆయన ఎన్నికల బదిలీల్లో భాగంగా పామూరు ఎంపీడీఓగా వచ్చి విధుల్లో చేరారు. ఇప్పటి వరకు ఏఓ ఊట్ల శ్రీనివాసులు ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహించారు.

వలంటీర్లకు సన్మానం



వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్, ఏఎంసీ వైస్ చైర్మన్



కోవూరులో వలంటీర్లను సత్కరిస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్

లింగసముద్రం: ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు ఉత్తమ సేవారత్న, సేవామిత్ర అవార్డులను అందజేసి సన్మానించినట్లు ఎంపీడీఓ శేషుబాబు చెప్పారు. మంగళవారం మండలంలోని ఎర్రారెడ్డిపాలెం, మాలకొండ్రాయునిపాలెం, వీఆర్ కోట సచివాలయాల పరిధిలోని వలంటీర్లకు అవార్డులు అందజేసి సన్మానించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సక్రమంగా పనిచేసి ప్రజలు మన్ననలు పొందిన వలంటీర్లను గుర్తించి వారికి సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులను అందజేస్తున్నట్లు చెప్పారు. ఏఎంసీ వైస్ చైర్మన్ మేకనబోయిన శ్రీనివాసులు, సర్పంచ్‌లు డబ్బుగొట్టు మల్లికార్జున, వంటేల శ్రీను, ఎంపీటీసీ వంకాయలపాటి సుబ్బమ్మ, నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: మండలంలోని కోవూరు, కొండికందుకూరు గ్రామాల పరిధిలోని వలంటీర్లకు మంగళవారం ఎంపీడీఓ ప్రమీలరాణి ఆధ్వర్యంలో గ్రామాల సర్పంచ్‌లు ఆవుల మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య సన్మానించారు. అవార్డు నగదును వలంటీర్ల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయన్నారు.

పాలపిట్ట పోస్టర్ ఆవిష్కరణ

కందుకూరు: కందుకూరు బార్ అసోసియేషన్ సభ్యుడు, జాషువా సాహిత్య, సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిశోర్ రచించిన పాలపిట్ట దీర్ఘ కావ్యం కందుకూరు చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తుందని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిళ్లపల్లి మల్లికార్జునరావు అన్నారు. ఈనెల 24న పాలపిట్ట పుస్తకావిష్కరణ సందర్భంగా ప్రచార కరపత్రాలను మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చారిత్రక నేపథ్యాన్ని అందించడం ద్వారా ముందు తరాలకు మన వారసత్వ సంపదను అందించిన వాళ్లం అవుతామని, పాలపిట్ట దీర్ఘకావ్యం బార్ అసోసియేషన్ సభ్యుడు కిశోర్ రచించడం గర్వకారణమన్నారు. పుస్తకావిష్కరణ సభకు మేధావులు, న్యాయవాదులు, ప్రజా సంఘాల నాయకులు, సాహిత్యాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు బెజవాడ క్రిష్ణయ్య, టి.తిరుమలరావు, పోకూరి కోటయ్య, బట్టరుశెట్టి సాయిశంకర్, వలేటి శ్రీధర్ నాయుడు, గౌడపేరు కోటేశ్వరరావు, బీవీ మురళీకృష్ణ, సీహెచ్ హరికృష్ణ, కె.మల్లికార్జునరావు, కె.రాజశేఖర్‌రెడ్డి, పెట్లూరి మురళీకృష్ణ, అనంత సుబ్బరామయ్య, సీహెచ్ రాఘవేంద్ర, చుండి మురళీ, షేక్ యాసిన్, పండిత్ సంపత్, షేక్ షంషుద్దీన్, చెనికల రమేష్, కరణం అరవింద్‌కుమార్ పాల్గొన్నారు.

అధిక దిగుబడులిచ్చే రకాలు ఎంపిక చేసుకోవాలి



శనగ రైతులకు సూచనలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్‌బాబు

పామూరు: శనగ పంట సాగుచేసే రైతులు అధిక దిగుబడులు ఇచ్చే రకాలు ఎంపిక చేసుకోవాలని కేవీకే కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ జి.ప్రసాద్‌బాబు అన్నారు. మండలంలోని దూబగుంట్లలో మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు ఆధ్వర్యంలో నంద్యాల శనగ-452 రకంపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్‌లో దూబగుంట్ల ఎస్సీ రైతులకు ఎస్‌సీఎస్‌పీ పథకం కింద పప్పు శనగలో అధిక దిగుబడినిచ్చే నంద్యాల గ్రామ్-452 విత్తనాన్ని క్షేత్ర పరిశీలన కింద ఇచ్చామన్నారు. ఈ రకం పండించిన రైతులు బెట్ట పరిస్థితులు ఉన్నా ఎకరాకు 7.5 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తే లోకల్ జెజి11 రకం 5 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చిందన్నారు. రైతులకు శనగలో నూర్పిడి, విత్తన నిల్వ, విత్తనోత్పత్తి, వేసవిలో లోతు దుక్కులు, భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. వైఎస్సార్ సీపీ రైతువిభాగం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాసులురెడ్డి, రిలయన్స్ ఫౌండేషన్ సమన్వయకర్త ఆంజనేయులు, రైతు మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్

పార్టీ శ్రేణులు భారీగా తరలిరండి

- నేడు కనిగిరిలో నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ పరిచయ కార్యక్రమం
- చెక్ పోస్టు వద్ద నుంచి భారీ ర్యాలీ
- సుమారు 20 వేల మంది హాజరయ్యే విధంగా ఏర్పాట్లు

కనిగిరి రూరల్: స్థానిక పవిత్ర కల్యాణ మండపంలో బుధవారం జరిగే పరిచయ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు వేలాది సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ జగనన్న ఆశీస్సులతో, వాసన్న దీవెనలలో తనను పార్టీ నియోజకవర్గ అభ్యర్థిగా నియమించారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డికి తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు ప్రతి గడపలో వివరించి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో మనమంతా ఐక్యతతో కలిసి పనిచేసి కనిగిరి కొండపై వైఎస్సార్ సీపీ జెండా ఎగుర వేద్దామని పిలుపునిచ్చారు. బుధవారం జరిగే కార్యక్రమానికి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు హాజరు కానున్నట్లు చెప్పారు. డీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్‌లు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తలకు సైతం ఉన్నత గుర్తింపునిస్తున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కనమర్లపుడి లక్ష్మీ మోహన్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాత, చింతం శ్రీను, నాయకులు పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, ఎస్‌కే లతీఫ్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మండాది కృష్ణారెడ్డి, కటికల వెంకట రత్నం, బొట్టు శ్రీను, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చెక్ పోస్టు వద్ద నుంచి భారీ ర్యాలీ..

డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరిచ కార్యక్రమం, బహిరం సభకు భారీ ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలు, పట్టణంలోని 20 వార్డుల నుంచి భారీగా జనసమీకరణ చేసేందుకు ప్రణాళిక చేపట్టారు. బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక చెక్ పోస్టు వద్ద నుంచి భారీ ర్యాలీ ప్రారంభమవుతుంది.

దద్దాల పరిచయ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ నూతన ఇన్‌చార్జి దద్దాల నారాయణ పరిచయ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి కోరారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ బుధవారం కనిగిరిలోని పవిత్ర కన్వెన్షన్‌లో జరగనున్న కార్యక్రమానికి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, రీజినల్ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొంటారన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వై మోహన్‌రెడ్డి, పరిమి వెంకట్రావ్, ఎస్ మాల్యాద్రిరెడ్డి, మూలె రాజశేఖర్‌రెడ్డి, గోపవరపు వెంకటేశ్వర్లు, అడివయ్య తదితరులు ఉన్నారు.

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ పరిచయ కార్యక్రమానికి మండల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి మాట్లాడుతూ పరిచయ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని కోరారు. దాసరిపల్లి సర్పంచ్ యూత్ అధ్యక్షులు భవనం క్రిష్ణారెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, సర్పంచ్ కత్తిరాజారావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గురుప్రసాదు, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు ఎస్ మధుసుదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొదమల బెంజి మెన్, మాజీ అధ్యక్షుడు ఆదినానరాయణరెడ్డి పాల్గొన్నారు.

పామూరు: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ పరిచయ కార్యక్రమం బుధవారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎంపీపీ, జెడ్పీటీసీ, పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీ, సర్పంచ్, ఉపసర్పంచ్, పార్టీ వివిధ విభాగాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాని వారు కోరారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న కో ఆర్డినేటర్ కిరణ్

హనుమంతునిపాడు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని జిల్లా బాల్య వివాహల కో ఆర్డినేటర్ కిరణ్ అన్నారు. బాల్య వివాహాలపై మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు, సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకుండానే వివాహాలు చేయడం వల్ల అనారోగ్యంతో పాటు ఎన్నో సమస్యలకు దారి తీస్తుందన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు నిర్వహించ కుండా బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీలు గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలన సలహాలు సూచనలిచ్చారు. కార్యదర్శి బ్రహ్మాచారి, సర్పంచ్ కత్తిరాజారావు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షేక్ గౌషీసీషాబేగం పాల్గొన్నారు.

14 మద్యం సీసాలు స్వాధీనం

టంగుటూరు: మండలంలోని కొణిజేడు గ్రామంలో సారకాయల ఆదిలక్ష్మి, శ్రీరామ, ఆదిలక్ష్మి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. నిందితుల నుంచి వివిధ రకాల మద్యం సీసాలు 14 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
కందుకూరు డివిజన్
90102 24456
Office mail : sakshiongads@gmail.com